


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 06-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 203 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సామాజిక చైతన్యమూర్తి జగ్జీవన్



- మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం
- ఏపీ ప్రజలను కేంద్రం నమ్మించి నట్టేట ముంచింది
- ప్రతిపక్షపార్టీల అండతోనే భాజపా కుట్ర చేస్తోంది
- దళితుల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్నా
- జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సీఎం బాబు

అమరావతి: భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ 111వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.. రామవరప్పాడు రింగ్‌లోని జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసిన చంద్రబాబు.. సామాజిక చైతన్యమూర్తి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. యాభై ఏళ్ళ కాలంలో ఎన్నో పదవులు చేపట్టి మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపారని అలాంటి నాయకులే దేశానికి స్ఫూర్తి దాతలని కొనియాడారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహోన్నతుడి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

దళితులు, సమాజం కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత నేత జగ్జీవన్ అని.. ఆ రోజుల్లో అంటరానితనాన్ని అధిగమించిన నాయకుడు తరువాయి 2లో

## శాంతి, సమానత్వమే అంబేద్కర్ మార్గము

- అంబేద్కర్ అంతర్జాతీయ సెంటర్‌ను పూర్తి చేశాం
- కొందరు ఆయన పేరున రాజకీయం చేస్తున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను తమ ప్రభుత్వం గౌరవించినట్లుగా మరే ప్రభుత్వం గౌరవించలేదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆయన గురించి పార్టీలు రాజకీయం చేస్తున్నాయని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో మార్పులు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై దేశవ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో తరువాయి 2లో

## సల్మాన్‌కు ఐదేళ్ల జైలు

సైఫ్ అలీఖాన్, సోనాలి బింద్రే, టబు, నీలమ్ నిర్దోషులు

20 ఏళ్ల తర్వాత న్యాయస్థానం తీర్పు



జోధ్‌పూర్: కృష్ణజింకలను వేటాడిన కేసులో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ న్యాయస్థానం సల్మాన్ ఖాన్‌కు ఐదేళ్ల జైలుశిక్ష విధించింది. 1998 అక్టోబర్‌లో హమ్ సాథ్ సాథ్ హై చిత్రీకరణ సమయంలో తరువాయి 2లో

## ఆధార్ అనుసంధానంపై సుప్రీం మండిపాటు

మోసగాళ్లతో బ్యాంకర్ల కుట్ర .. కేంద్రంపై సుప్రీం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఆధార్ అనుసంధానం విషయంలో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆధార్ అనుసంధానంతో బ్యాంకుల్లో మోసాలు ఆగవని కేంద్రంపై మండిపడింది. మోసాలను అరికట్టేందుకు ఆధార్ అనుసంధానం పరిష్కారం కాదని తెలిపింది. ఆధార్ అనుసంధానంపై తరువాయి 2లో

## ఫస్ట్ గోల్డ్ లేడీ..

- కామన్వెల్త్‌లో భారత్‌కు తొలి స్వర్ణం
- వెయిట్ లిఫ్టింగ్‌లో రికార్డు సృష్టించిన చాను
- పురుషుల విభాగంలో గురురాజాకు రజతం



గోల్డ్‌కోస్ట్: గతేడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాన్ని కైవశం చేసుకున్న తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించిన మీరాబాయ్ చాను కామన్వెల్త్ గేమ్స్‌లోనూ తన సత్తా చాటింది. మహిళల 48 కేజీల విభాగంలో చాను మొత్తం 196 కేజీలు ఎత్తి స్వర్ణాన్ని ముద్దాడింది. 21వ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు వచ్చిన తొలి పసిడి ఇదే.

ఈ కామన్వెల్త్ పోటీల్లో ఇప్పటి వరకు భారత్ గెలుచుకున్న రెండు పతకాలు వెయిట్ లిఫ్టింగ్‌లోనే కావడం విశేషం. పురుషుల 56 కేజీల తరువాయి 2లో

## నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ చంద్రమౌళి కన్నుమూత



సీనియర్ నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ చంద్రమౌళి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. చంద్రమౌళిది చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి తాలుకా మునగలపాలెం గ్రామం. ఆయన వయసు సుమారు 70 ఏళ్లు. సినిమాలపై ఆసక్తితో 1971లో చంద్రమౌళి మద్రాసు వెళ్లి సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటి వరకు సుమారు 200 సినిమాల్లో ఆయన తరువాయి 2లో

## సభలో చర్చజరిగేలా చూడాలి

విపక్షాల మానవహారం..
వైకాపా డుమ్మా..
సమావేశాలు పొడిగించైనా చర్చ చేపట్టాలి




దిల్లీ: కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ విపక్షాలు పార్లమెంటు ప్రాంగణంలో మానవహారం చేపట్టాయి. రాజ్యసభ ఛైర్మన్ కార్యాలయం నుంచి ప్రధానమంత్రి కార్యాలయం వరకు చేపట్టిన మానవహారంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సహా తెలుగుదేశం, సమాజ్ వాదీ పార్టీ, బీఎస్పీ, తృణమూల్, ఎన్సీపీ, వామపక్షాలు, డీఎంకే తదితర విపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి అన్నాడీఎంకే, వైకాపా గైర్హాజరు కావడం గమనార్హం. సీబీఎస్‌ఈ పేపర్ లీక్, పీఎన్‌బీ కుంభకోణం, ఎస్సీ, ఎస్టీ చట్టం, కావేరీ బోర్డు ఏర్పాటు వంటి అంశాలపై చర్చ జరిగేలా చూడాలని 13 పార్టీల నేతలు బుధవారం లోక్‌సభ స్పీకర్ సుమిత్ర మహాజన్, రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుని కోరారు.

ఈ సందర్భంగా తెదేపా ఎంపీలు మాట్లాడుతూ.. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను కేంద్రం అమలు చేయడం లేదని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు తమ పోరాటం తరువాయి 2లో

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

### జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్

విశాఖపట్నం: డా.బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి ఆశయాలను పాటించడం మన ముఖ్య కర్తవ్యమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బాబూ జగ్జీవన్‌రామ్ 111వ జయంతోత్సవాలను సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి ఎనలేని సేవలను అందించారని వారి చరిత్ర చూస్తే వారి దేశభక్తి తెలుస్తుందన్నారు. వారు నవభారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, సమసమాజ స్థాపనకు కృషి చేశారని వివరించారు. మనలో ఎనలేని చైతన్యాన్ని నింపారని, వారి మార్గంలో నడుచుకుని జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ గొప్ప మహనీయుడు, దార్శనికుడుగా అభివర్ణించారు. వారి 111 జయంతుత్సవాలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందని, అన్ని ప్రభుత్వశాఖలు అవగాహనతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ముదావహమని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వంలో పలు కీలక శాఖలను నిర్వహించి ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు.

శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, పలు సంఘాల నేతలు , అధికారులు ప్రసంగించారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.




31మంది షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు 91 లక్షల విలువైన ఆస్తులను జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 డా.సిరి, ఇడిఎస్‌సి కార్పొరేషన్ మహాలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ డిడి ఎస్‌డబ్ల్యూ రమణమూర్తి, పలువురు జిల్లా అధికారులు, పలు సంఘాల నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఇసిఎస్ ఘటనపై సిఐడి విచారణ జరపాలి



విజయనగరం : చీపురుపల్లి ఆర్.ఇ.సి.ఎస్‌లో గల్లంతయిన కోటి 79 లక్షల రూపాయల గల్లంతు ఘటనపై జిల్లా కలెక్టర్ సి.ఐ.డి.విచారణకు పూనుకోవాలని వైసిపి రాజకీయ వ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజాధనం గల్లంతయినా ప్రభుత్వం విచారణాధికారిని అధికారికంగా నియమించకుండా కేవలం పోలీసులకు పిర్యాదుతో సరిపెట్టడం అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. గతంలో మంత్రిగా ఉన్న ప్రస్తుత శాసన సభ్యురాలు డా. మృణాళిని ఈ సంస్థకు నియమింప చేసిన పాలక వర్గం దీనికి బాద్యత వహించాలని శ్రీనివాసరావు అన్నారు. ఆర్.ఇ.సి.ఎస్‌లో రోస్టరు విధానానికి తిలోదకాలిచ్చి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామాకలు జరిగాయని ఇందులో పలు అవకతవకలు, అవినీతి జరిగిందని ఆయన ద్వజ మెత్తారు. ఆర్.ఇ.సి.ఎస్.లో జరుగుతున్న తప్పిదాలకు పాలక వర్గం నైతికతో వైదొలగాలని డిమాండ్ చేశారు. 2016లో మృణాళిని మంత్రి హెూదాలో ఈ సంస్థను సాంకేతికంగా ఆధునీకరిచే విధంగా 30 లక్షలతో ఒక యాఫ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె ప్రకటించి వినియోగదారులు బిల్లులు చెల్లింపులు ఈ యాస్‌ద్వారా జరపవచ్చని ఆమె అప్పట్లో తెలిపిన విషయాన్ని శ్రీనివాసరావు గుర్తుచేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకుండా పాత పద్దతుల్లోనే రశీదుల రూపంలో మ్యాన్యువల్ పద్దతిలో సంస్థ ఉద్యోగులు కార్యకలాపాలు నిర్వహించడం దేనికి అని ఆయన ప్రశ్నించారు. అలా మ్యన్యువల్ పద్దతిలో నిర్వహించినప్పుడు 30లక్షలు పెట్టి సంస్థలో ప్రత్యేకయాఫ్ పెట్టడం దేనికని ఆయన నిలదీశారు. ఈ విధంగా సంస్థ కార్యకలాపాలు నిర్వహించినందునే సొమ్ము గల్లంతయ్యిందని ఆయన అభిప్రాయ పడ్డారు. గల్లంతయిన సొమ్ము బ్యాంకుకు జమచేసినట్లు రశీదులున్నాయని ఉద్యోగులు చెప్పడం, ఆ పైకం బ్యాంకులో జమకాలేదని రికార్డులను బట్టి బ్యాంకు మేనేజరు తెలియజేయడం పలు అనుమానాలకు దారి తీస్తుందని, ఈ గల్లంతుపై మంత్రి లేదా కలక్టరు సి.ఐ.డి.విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డిసిసిబి వైస్.చైర్మన్ చనుమల వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కె.వి.సూర్యనారాయణరాజు, వై.యస్సార్.సి.పి. జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, డిసిసిబి డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములునాయుడు, వై.యస్సార్.సి.పి.రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, మాజీ ఎం.పి.పి మావుడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో
# జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు


జగజ్జీవన్‌రామ్ నివాళ్లు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

నర్సీపట్నం: నర్సీపట్నం సిపిఐ కార్యాలయలో బాబూ జగజ్జీవన్‌రామ్ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ అనేక అనుమానాలు ఎదుర్కొని జాతీయ స్థాయికి ఎదిగిన దళిత నాయకుడు బాబూ జగజ్జీవన్‌రామ్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.రాజుబాబు, రాము నాయుడు, గురుబాబు, సిపిఐ మండల కార్యదర్శులు రుత్తల పెదబుజ్జి, శ్రీరామ్మూర్తి, నల్లబెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఈనెల 14న
# ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణంకై మౌనదీక్ష
### మాజీ మంత్రి కొణతాలరామకృష్ణ


మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

నర్సీపట్నం : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నేటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర రెడ్డి సుజల స్రవంతి ప్రాజెక్టును ప్రారంభించడానికి శిలాఫలకం వేసి నేటికి ఏడేళ్లు గడుస్తున్నా ప్రస్తుత ప్రభుత్వాలు ఏమి పట్టించుకోవడం లేదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా సబ్బవరం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద ఈ నెల 14వ తేదీన రెండు గంటల పాటు మౌన దీక్ష చేస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజల యొక్క సాగుతాగునీటి అవసరాలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు.

### నేడు బాలారంలో మన గ్రామం పల్లెనిద్ర

కొయ్యూరు : ఈ నెల 6న మండలంలోని బాలారం గ్రామ పంచాయతీలో మధ్యాహ్నం 3 గంటలకు మన గ్రామం మన విశాఖ, సాయంత్రం 5 గంటలకు పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ ఎస్‌జెజె.ఇమ్మానుయేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిఎఫ్‌పై ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్టు ఈ కార్యక్రమాలకు అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు

## 7వ తేదీ నుండి మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలను
# జయప్రదం చేయాలి : గుడివాడ అమర్‌నాథ్



అనకాపల్లి : 7వ తేదీ నుండి మండల కేంద్రాలలో ప్రత్యేక హోదా కోసం జరిగే ఆందోళనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గుడివాడ అమర్‌నాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పూడిమడరోడ్‌లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అనకాపల్లి పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, సమన్వయకర్తలు మండల పార్టీ కార్యకర్తలు నాయకులుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్నా అమర్‌నాధ్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయడం జరుగు తుందన్నారు. అంతేకాకుండా ఢిల్లీలో పార్టీ నాయకులు అమర నిరాహార దీక్షకు పాల్గొంటున్నారని చెప్పారు. వారికి మద్దతుగా జరిగే ఆందోళనలో కార్యకర్తలు పాల్గొని సంఘీబావం తెలియజేయాలన్నారు. ఏ్రపతీ కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగాలని కోరారు. వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు, బొడ్డేడ ప్రసాద్, దంతు లూరి దిలీప్ కుమార్, పెట్ల ఉమాశంకర్ గణేష్, వీసం రామకృష్ణ, గొల్లబాబురావు, తదితరులు కార్య కర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. మందపాటి జానకి రామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన




భీమునిపట్నం : భీమిలి డివిజన్ 22వ వార్డు నేరేళ్లవలస కాలని, ఎగువపేట లో రూ 24 లక్షల 50 వేల రూపాయలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా. నూకరాజు,, టి.డి.పి.నాయుకులు గాడు సన్యాసినాయుడు, పి.యోగి,గిడుతూరి.శ్రీనివాసరావు, కాసరపు నాగరాజు,చురకల రమణ , యరబాల అనీల్ ప్రసాద్, అప్పికొండ. అప్పలనాయుడు,వి.దుర్గారావు, ఎస్,జోగారావు, కె.కృష్ణారావు, కె.అప్పన్న, జి.పోలిరాజు. ఎస్.సూర్యనారాయణ, 22వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు జీ.వి.ఎం.సి ఈ.ఈ, డీ.ఈ, ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# బాలయేసు మందిరం ప్రారంభం


నూతన చర్చి

రావికమతం : మండలంలో గల మేజర్ పంచాయతీ కొత్తకోటలో నూతనంగా బాల యేసు మందిరం (ఆర్‌సిఎం) చర్చి నిర్మానించారు. సుమారుగా రూ.1.80కోట్లతో భారీ మొత్తంలో ఖర్చు చేసి నిర్మించిన చర్చి ఇదే. బిఎన్.రోడ్డుని ఆనుకొని విశాలమైన స్థలంలో దీన్ని నిర్మించారు. గురువారం ఘనంగా నూతన వాలయేసు మందిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ అగ్రపీఠాధిపతి మల్లవరపు ప్రకాష్ విచ్చేసి మందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు చెందిన సుమారు 100 మంది ఫాదర్లు ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. ఈ చర్చి సుమారుగా ఐదు దశాబ్దాల క్రితం స్థాపించబడిందన్నారు. కొత్తకోటతో పాటు పరిసర గ్రామాల నుంచి క్రీస్తు భక్తులు ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తున్నారు. దీంతో భక్తులు తాకిడి పెరగడంతో చర్చి, వసతి చాలకపోవడంతో దీన్ని విచారణ సంఘంగా అప్‌గ్రేడ్ చేశారు. రోమన్ కాథోలిక్ మిషన్ ఇక్కడ విచారణ గురువును నియమించి, కొత్త చర్చి నిర్మాణానికి చేపట్టింది. దీనిలో భాగంగా స్థలాన్ని కొనుగోలు చేసి నూతనంగా చర్చి నిర్మాణం చేసి ప్రారంభించామని ఆర్‌సిఎం చర్చి విచారణ గురువు శివ్వావిజయ్‌భాస్కర్ తెలిపారు. దీనిలో భాగంగా సుమారుగా 4వేల మందికి పైగా భక్తులకు భారీ అన్నసమారాధాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, శ్రీకాకుళం బిషప్‌లు మల్లవరపు ప్రకాష్, ఇన్నయ్యఫాదర్ బాలశౌరి, కరణం జాజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు భీమిలి క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్, భీమిలి తగరపువలస డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా. నూకరాజు,కొప్పల.రమేష్, గాడు సన్యాసినాయుడు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన. లీలావతి, టి.డి.పి.నాయుకులు పి.యోగి ,గిడుతూరి శ్రీనివాసరావు,కాసరపు. నాగరాజు,చురకల రమణ, భాగం. గోపాలరావు కనకల అప్పలనాయుడు, మారోజు. సంజీవ్, ఎస్,జోగారావు, కె.కృష్ణారావు, కె.అప్పన్న, జి.పోలిరాజు. ఎస్.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## శాంతి, సమానత్వమే అంబేద్కర్ మార్గము

మోదీ స్పందించారు. తమ ప్రభుత్వం అంబేద్కర్‌కు తగిన స్థానం కల్పించిందని మోదీ అన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తి చేశామని వెల్లడించారు. పార్లమెంట్ హౌస్‌లో ఎంపీల వసతి కోసం వెస్టర్న్ కోర్ట్ ఎన్నెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.

అంబేద్కర్ చూపిన మార్గంలోనే తాము నడుస్తున్నామని, శాంతి సమానత్వం ఆయన చూపిన మార్గాలని, నిరుపేదల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సోమవారం దళితులు నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమం హింసాత్మకంగా మారింది.

## ఫస్ట్ గోల్డ్ లేడీ..

విభాగంలో గురురాజా రజతం సొంతం చేసుకుని బోణీ కొట్టిన సంగతి తెలిసిందే. మొత్తం 196 కేజీలు ఎత్తిన చాను కామన్వెల్త్ గేమ్స్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. చాను స్వర్ణం కైవసం చేసుకోగా.. మారిషస్‌కు చెందిన హనిత్రా(170కేజీలు) రజతం గెలుచుకోగా, శ్రీలంకకు చెందిన దినూష(155) కాంస్యంతో సరిపెట్టుకుంది.

2014 గ్లాస్గో కామెన్వెల్త్ గేమ్స్‌లో రజతంతో సరిపెట్టుకున్న చాను ఈసారి ఏకంగా స్వర్ణానికే గురిపెట్టింది. 21వ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన చానుకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. నిన్ను చూసి ఎంతో గర్వపడుతున్నాం, ఫస్ట్ గోల్డ్ లేడీ అని పెద్ద సంఖ్యలో అభిమానులు ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు.

### పురుషుల విభాగంలో రజతం

కామన్వెల్త్ గేమ్స్ లో భారత్ బోణీ అదిరింది. పోటీలు ప్రారంభమైన తొలి రోజే భారత్ తన ఖాతాలో ఒక పతకాన్ని వేసుకుంది. వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో భారత్‌కు కచ్చితంగా పతకాలు సాధిస్తుందని ముందుగానే ఊహించారు. అనుకున్నట్లుగానే పురుషుల వెయిట్ లిఫ్టింగ్ 56 కేజీల విభాగంలో భారత్‌కు చెందిన 25 ఏళ్ల గురురాజా రెండో స్థానంలో నిలిచి రజతం కైవసం చేసుకున్నాడు.

ఈ సందర్భంగా గురురాజా మాట్లాడుతూ..ఈ పతకం నాకు అంత సలువుగా ఏమీ దక్కలేదు. మొదటి రెండు (క్లీన్ అండ్ జర్క్) ప్రయత్నాల్లో ఫెయిలయ్యాను. చివరిదైన మూడో ప్రయత్నానికి వెళ్లే ముందు నా కోచ్ వచ్చి నాలో ఎంతో స్ఫూర్తి నింపాడు. దీనిపైనే నీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. నీ కుటుంబం, దేశం నువ్వు పతకం తెస్తావని ఆశగా ఎదురుచూస్తున్నారు అని అన్నాడు. ఆ మాటలు నాలో స్ఫూర్తి నింపాయి. ఎలాగైనా పతకం సాధించాలన్న కసిని పెంచాయి. చివరకు విజయం సాధించాను. రజతం సాధించడం ఎంతో ఆనందంగా ఉందది. 2020లో జరిగే టోక్యో ఒలింపిక్స్‌కు సిద్ధం అవుతాను.

నేషనల్ ఫెడరేషన్ నుంచి నాకు ఎంతో మద్దతు లభించింది. నా కోసం ఎంతో మంది కోచ్‌లు కష్టపడ్డారు. ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని గురురాజా తెలిపాడు. 2010 కామన్వెల్త్ క్రీడల్లో సుశీల్ కుమార్ రెజ్లింగ్ పోటీలు చూశాను. ఈ సమయంలోనే నేను వెయిట్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాను. మొదట్లో ఈ బార్‌ను ఎలా ఎత్తాలో కూడా తెలియదు. చాలా కష్టం అనిపించేది. ఆ తర్వాత నా ప్రాక్టీస్ సెషన్స్‌ను పెంచి విజయాలు సాధించడం మొదలుపెట్టాను అని గురురాజా వివరించాడు. గురురాజా పతకం సాధించడంతో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ట్విటర్ ద్వారా అభినందనలు తెలిపాడు. మనం మొదటి పతకాన్ని సాధించాం. 56కేజీల విభాగంలో మొత్తం 249 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించావు. నిన్ను చూస్తే ఎంతో గర్వంగా ఉంది అని సెహ్వాగ్ పేర్కొన్నాడు.

## సల్మాన్‌కు ఐదేళ్ల జైలు

సల్మాన్ కృష్ణజింకలను వేటాడారు. దీనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 9, 51 సెక్షన్ల కింద అప్పట్లో పోలీసులు కేసులు నమోదు చేశారు.

ఈ కేసులో సుమారు 20 ఏళ్ల తర్వాత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద గరిష్ఠంగా ఆరేళ్ల వరకు జైలుశిక్ష విధించే అవకాశం ఉండగా, ఐదేళ్ల జైలు శిక్షను న్యాయస్థానం విధించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సైఫ్ అలీఖాన్, సోనాలి బింద్రే, టబు, నీలమ్‌ను న్యాయస్థానం నిర్దోషులుగా ప్రకటించింది.

1998లో సల్మాన్ హమ్ సాథ్ సాథ్ హై చిత్రీకరణ నిమిత్తం జోధ్‌పూర్ వెళ్లారు. ఆయనతో పాటు సైఫ్ అలీ ఖాన్, సోనాలి బింద్రే, నీలమ్, టబు కూడా ఉన్నారు. ఆ సమయంలో కంకణి గ్రామంలో సంచరిస్తున్న రెండు కృష్ణ జింకలపై సల్మాన్ కాల్పులు జరిపారు. ఆ కాల్పుల శబ్దం విన్న గ్రామస్థులు ఉలిక్కిపడి అక్కడికి రాగా కృష్ణ జింకల చనిపోయి ఉండటం గమనించారు. గ్రామస్థుల్లో కొందరు సల్మాన్‌ను వెంబడించగా ఆయన పరారయ్యారు.

బిష్ణోయ్ వర్గానికి చెందిన గ్రామస్థులు కృష్ణజింకను దైవంగా భావిస్తారు. అలాంటిది తమ కుల దైవాన్నే చంపాలనుకున్నాడన్న కోపంతో సల్మాన్‌పై మిగతా నటీనటులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలా ఈ కేసు ఇరవై ఏళ్ల పాటు కొనసాగి, ఎన్నో విచారణల అనంతరం సల్మాన్‌ను దోషి తేలుస్తూ న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది.

### సల్మాన్‌కు జైలు.. ఈ కంపెనీ షేర్లు ఢమాల్

20ఏళ్ల క్రితం కృష్ణజింకలను వేటాడిన కేసులో బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఈ మేరకు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరిచింది. కాగా.. సల్మాన్ జైలు శిక్ష నేపథ్యంలో దుస్తుల సంస్థ మంధనా రిటైల్ వెంచర్స్ షేర్లు భారీగా పతనమయ్యాయి.

## ఆధార్ అనుసంధానంపై సుప్రీం మండిపాటు

విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొంతమంది బ్యాంకర్లే మోసగాళ్లతో చేతులు కలుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. మోసగాళ్లు ఎవరో బ్యాంకులకు తెలుసని పేర్కొంది. ఇటీవల ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో చోటుచేసుకుంటున్న భారీ కుంభకోణాల నేపథ్యంలో సుప్రీం వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## సామాజిక చైతన్య మూర్తి జగ్జీవన్

కాబట్టే హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఎన్టీఆర్ స్థాపించారని చంద్రబాబు గుర్తుచేశారు. బాలయోగి, ప్రతిభా భారతి లాంటి షెడ్యూల్ కులాల నాయకులను తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించిందని తెలిపారు.

***నా జీవితం 5 కోట్ల ఆంధ్రులకు అంకితం***

తన జీవితం ఐదుకోట్ల ఆంధ్రులకు అంకితమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విభజన సమస్యలపై తాము అలుపెరుగని పోరాటం చేస్తుంటే... ప్రతిపక్ష పార్టీ అండ చూసుకుని భాజపా రాష్ట్రంలో కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకుంటామని చెప్పిన భాజపా ఇప్పుడు నమ్మకద్రోహానికి పాల్పడుతోందన్నారు. విభజన హక్కుల కోసం జాతీయ స్థాయిలో పోరాడుతున్న తనపై వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారని.. నమ్మించి మోసం చేసిన ప్రధాని మోదీపై మాత్రం ఈగ వాలనీయడం లేదన్నారు. వైకాపా నేతలు కేసుల మాఫీ కోసమే భాజపా కుమ్మక్కయారని ఆరోపించారు. హామీలు నెరవేర్చాలని కోరితే కేంద్రం అడుగడుగునా అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని చంద్రబాబు అన్నారు.

## సభలో చర్చజరిగేలా చూడాలి

కొనసాగిస్తామన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభాపక్ష నేత గులాం నబీ ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రయోజనాల దృష్ట్యా అత్యవసర అంశాలపై చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని వెల్లడించారు. చర్చ జరిగేలా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందుకోసం మరో ఒకటి లేదా రెండు రోజులు సమావేశాలు పొడిగించినా తమకు సమ్మతమేనని చెప్పారు.

లోక్‌సభలో వరుసగా 11వ రోజూ అదే దృశ్యం ఆవిష్కృతమైంది. తెలుగు దేశం, వైకాపా, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలను స్పీకర్ సుమిత్రా మహాజన్ సభ ముందుంచగానే ఎప్పటిలాగానే అన్నాడీఎంకే సభ్యులు సభామధ్యమంలో నిల్చుని నినాదాలు చేశారు. దీంతో సభాసజావుగా లేదన్న కారణంతో స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తెదేపా ఎంపీ తోట నర్సింహం తన చేతుల్లోని పత్రాలను ముక్కలు చేసి గాల్లోకి విసిరి నిరసన వ్యక్తం చేశారు. పంజాబ్‌కు చెందిన కాంగ్రెస్ సభ్యుడు సునీల్ జాఖడ్ స్పీకర్ పదవికి న్యాయం చేయండి మేడం అంటూ గట్టిగా అరిచారు. ఇక గురువారం సైతం లోక్‌సభలో అదే సీన్ పునరావృతమైంది. తొలుత అన్నాడీఎంకే సభ్యులు నినాదాలతో స్పీకర్ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం పరిస్థితిలో మార్పు రాకపోవడంతో శుక్రవారానికి వాయిదా వేశారు.

## నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ చంద్రమౌళి కన్నుమూత

నటించారు. కేవలం చిన్న చిన్న పాత్రలకే పరిమితమైన చంద్రమౌళి ముఖం తెలుగు ప్రేక్షకులందరికీ సుపరిచితమే.

చంద్రమౌళి, ఆయన సోదరుడికి ప్రముఖ నటుడు మోహన్‌బాబు తండ్రి గురువు కావడం విశేషం. సుమారు 45 ఏళ్ల పాటు తన జీవితాన్ని సినీ కళామ తల్లికే అంకితమిచ్చిన చంద్రమౌళి పెద్ద పాత్రల్లో అవకాశాలు రాకపోవడం బాధాకరం. అయితే పెద్ద పాత్రలు రాకపోవడం పట్ల తానెప్పుడూ బాధపడలేదని చంద్రమౌళి చాలా ఇంటర్వ్యూల్లో చెప్పారు. సినిమా అంటే పిచ్చితోనే తాను సినీ రంగంలో ఉంటున్నానని, తనకు చిన్న చిన్న పాత్రలు చాలని అనేవారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# శ్రమకు తెలివితోడైతే విజయమే



జగజ్జీవన్‌రామ్ నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం: శ్రమకు తెలివితోడైతేనే విజయం వశమౌతుందని బాలయోగి రెసిడెన్షియల్ కళాశాల(బాలికల) ప్రిన్సిపాల్ చంద్రశారదా అన్నారు. బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు ద్వారా తెలివితేటలు సాధించ గలరని, తెలివితేటలు శరీర శ్రమ తోడైతే దాని విలువ పెరుగుతుందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు దళితులకు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఇప్పటికే దేశవ్యాప్తంగా దళిత సంఘాలు ఆందోళన చెందుతున్నా యన్నారు. మహనీయులు అంబేద్కర్, బాబుజగజ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే వంటి వారి ఇచ్చిన రిజర్వేషన్, హక్కులను కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నేవల్ డాక్‌యార్డు ఉద్యోగి జీవన్‌బాబు, ఎన్ఆర్ఇజిఎస్ ఉద్యోగి దినేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత్‌లో ఆక్వాకల్చర్ భేష్




విశాఖపట్నం: భారతదేశంలో ఆక్వాకల్చర్ ఆర్థిక కార్యకలాపమే కాకుండా విభిన్న వనరులు, అవకాశాలతో దూసుకెళ్తోందని తైవాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ సిమాన్‌వాంగ్ అన్నారు. భారత్‌లో ఆక్వాకల్చర్‌ను పరిశీలించేందుకు వచ్చిన బృందం నగరంలోని ఓ హోటల్‌లో సమావేశం నిర్వహించింది. ఈ తైవాన్ ఆక్వాకల్చర్ ట్రేడ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తిలో ప్రపంచంలోని రెండో దేశంగా ఉన్న భారత్ నుంచి ఆక్వాకల్చర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోనున్నామన్నారు. 2020 నాటికి 10 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. సమావేశంలో తైవాన్‌కు చెందిన 8 ఆక్వాకల్చర్ కంపెనీలకు చెందిన 25 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ మార్కెట్‌లోకి హావెల్స్ వాటర్ ప్యూరిఫైయిర్




విశాఖపట్నం: ఎలక్ట్రికల్ వస్తువులు ఉత్పత్తి చేసే హావెల్స్ వాటర్ ప్యూరిఫైయర్ల మార్కెట్‌లోకి ప్రవేశించిందని ఆ సంస్థ ఇండియా హెడ్ శశాంక్ శ్రీవాత్సవ్ వెల్లడించారు. ఒక ప్రముఖ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంటకు 15 లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యంతో కూడిన ప్యూరిఫైయర్లు రూ.13,999 నుంచి రూ.23,999 ధరలలో లభిస్తాయన్నారు. శుద్ధి చేసిన నీటిలో నిర్ధిష్టమైన పిహెచ్, మినరల్స్ వుండేలా ప్యూరిఫైయర్లు డిజైన్ చేశామని శశాంక్ వివరించారు. కొనుగోలు చేసిన ఏడాదిలో కాట్రేజ్ ఉచితంగా సరఫరా చేస్తామని శశాంక్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో ప్యూరిఫైయర్ల డివిజన్ ఏపీ, తెలంగాణ ఇన్‌ఛార్జులు మహేంద్ర, నీకాంత్ పాల్గొన్నారు.

# యువత డా.బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడవాలి

## జెడ్పీ చైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి



విజయనగరం : డా.బాబు జగ్జీవన్‌రామ్ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని పట్టుదలతో దళితుల సంక్షేమం కోసం పనిచేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని వారియొక్క అడుగుజాడల్లో యువత నడవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి పిలుపునిచ్చారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ 111వ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డా.బాబు జగ్జీవన్‌రామ్ 111వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరులో చైతన్యం రావాలని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా తమ పిల్లలను బాగా చదివించాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఎంతో మంది యువకులు చదువుకున్న వారున్నారని, వారు గ్రామాలను విడిచి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సమాజంలో కొంతమందికి ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలని సూచించారు. డా.బాబు జగ్జీవన్ రామ్ 12 శాఖలకు మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేశారని ఆమె తెలిపారు. జగ్జీవన్‌రామ్ జాతీయ వాదిగా రాజనీతిజ్ఞునుడుగా, సంగ సంస్కర్తగా, రాజకీయ చతురుడుగా, భారతభావి పౌరుడుగా నిలిచారని ఆమె కొనియాడారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ దళితుల కోసం, రిజర్వేషన్లు కోసం పోరాటం చేసారని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో దళితులకు కొన్ని హక్కులను కల్పించడం జరిగిందని, హక్కులను కాపాడి వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగ హక్కులతో పాటు శాసనపరమైన హక్కలు ఉపయోగించుకొని వెనుకబడిన వర్గాల వారు ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించడంలో రాష్ట్రంలోనే మన జిల్లా ప్రధమస్థానంలో వుందని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో బయోమెట్రిక్ హాజరును అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వసతి గృహాల్లో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ప్రాథమిక చికిత్సబాక్సులను అందించడం జరిగిందన్నారు. సూపరింటెండెంట్ పోలీస్ జి.పాలరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువకాలం పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన ఘనత డా.బాబు జగ్జీవన్‌రామ్‌దని అన్నారు. దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చారని ఆయన తెలిపారు. రక్షణ శాఖామంత్రిగా వున్న సమయంలో ఇండియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన చూపిన చొరవ అసమానమని ఆయన కొనియాడారు. జాతి అంతరించిపోవడానికి ఆత్మాభిమానం లేకపోవడమేనని డా.బాబు జగ్జీవన్‌రామ్ అభిప్రాయమని, ఆయన చేసిన పనులను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక చైతన్యమూర్తి అని 50 సంవత్సరాల కాలం వివిధ హోదాలుగా వుండి మచ్చలేని నాయకుడుగా, మహానుభావుడుగా అందరికి దారి చూపారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జెసి-2 కె.నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సునీల్ రాజ్‌కుమార్, డిఆర్‌డిఎ పి.డి. సుబ్బారావు, వ్యవసాయ శాఖ జె.డి. లీలావతి, ఉద్యానవన శాఖ డిడి లక్ష్మీనారాయణ, ఇతర జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా డా.బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించి రూ.12.87 కోట్ల విలువైన ఆస్తులను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో డిఆర్‌డిఎ నుండి రూ.5 కోట్లు, మెప్మా ద్వారా కోటి రూపాయలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.2.5 కోట్లు, ఐసిడిఎస్ ద్వారా రూ.50 లక్షలు, పరిశ్రమ శాఖ ద్వారా రూ.5. లక్షలు, కెవిఐబి ద్వారా రూ.4. లక్షలు, ట్రైకార్ ద్వారా రూ.97లక్షలు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రూ.2 కోట్లు విలువైన ఆస్తులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్, ఎస్పి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.

# ఈనెల 8న మరుపాక మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష

రావికమతం: మరుపాక మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి 8న ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ కె.కృష్ణవేణి తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించు ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ గంట ముందు హాజరు కావాలన్నారు. పరీక్షకు అవసరమైన అట్ట, బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్, హాల్‌టిక్కెట్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని ఆమె సూచించారు. పరీక్షకు ఒఎంఆర్ షీట్‌లో పెన్‌తో బబ్లింగ్ చేయాల్సి ఉంటుందని, 100 మార్కులకు గాను 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో పేపర్ ఇవ్వబడుతుందన్నారు. తెలుగు 25 మార్కులు, ఆంగ్లము 25, గణితం 25, పరిసరాల విజ్ఞానం 25 మార్కులకు ప్రశ్నలు ఉంటాయన్నారు. హాల్ టిక్కెట్ లేని విద్యార్థులు అప్లై చేసిన కాపీ, ఒక పాస్‌ఫోటో, ఆధార్, స్టడీ సర్టిఫికేట్ వెంట తీసుకు రావాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9491249321, 7032996533 నెంబర్లకు సంప్రదించాలని ఆమె చెప్పారు.

### నేడు ప్రత్యక హోదా కోసం భీమిలిలో టిడిపి మహిళల నిరహరదీక్ష

భీమునిపట్నం స్థానిక గంటస్తంభం ప్రత్యక హోదా కోసం మంత్రివర్యులు గంటా.శ్రీనివాసరావుఆదేశాల మేరకు మహిళా అధ్యక్షురాలు లీలావతి, ఆద్వర్యంలో శుక్రవారం ఉదయం పది గంటల నుండి నిరాహారదీక్ష లో పాల్గొంటారని ఆమె తెలిపారు.

# మానవహారం చేస్తున్న విద్యార్థి ని మాజీ మంత్రి కొణతాల పరామర్శ


దీక్ష చేస్తున్న ఆనంద్‌కుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

నర్సీపట్నం: నర్సీపట్నంలో ప్రత్యేక హోదా కోసం నిరుద్యోగ యువకుడు అప్పన ఆనందకుమార్ చేస్తున్న ఆమరణ నిరాహారదీక్ష శిబిరాన్ని మాజీ మంత్రి కొణతాల గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువత ప్రత్యేక హోదా ఉద్యమంకై ముందుండాలన్నారు. ఆయన వెంట పట్టణానికి చెందిన డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర, రక్తదాన శిబిరానికి విశేష స్పందన

## శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



పరవాడ :మండలంలోని గురువారం పరవాడ జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ఉద్యోగ ఉపాధ్యాయ సేవా సంఘం ఆధ్వర్యం లో శంకర్ పౌండేషన్ సహకారంతో ఉచిత నేత్ర శిబరం, ఎఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిభరాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారుసత్యనారయణమూర్తి ప్రారంభించారు. ఆనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానం అని అన్నారు. రక్తహీనతలతో బాధపడే వారు నేటికి మనకు కనిపిస్తూనే ఉన్నారని అన్నారు . రక్తదానం అపోహలువద్దని అన్నారు,రక్తం ఎన్ని సార్లు ఇస్తే అంత మంచిదని తెలియజేసారు. ఉచిత నేత్ర ,రక్తదాన శిబిరాన్ని ఎర్పాటు చేసిన ఉద్యోక ఉపాధ్యాయ సంఘం సభ్యులను అభినందించారు,ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ పైల జగన్నాధరావు,పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, కోఆప్షన్ మెంబర్ గణపర్తి ఈశ్వరరావు తేదెపానాయుకులుపైల సన్యాసిరావు మాష్టారు, జన్మభూమి మెంబర్ కమిటిరెడ్డిశ్రీనువాసరావు, టిడిపిమండల ప్రదానకార్యదర్శిపైల రామచంద్రరావు , స్కూల్ కమిటిచైర్మన్ పైల హరీష్ ,పైల పోతునాయుడు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యాక్షులు ఆదిరెడ్డి సన్ని బాబు ,కార్యదర్శి కొరుపోలు గంగాధర్ మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్



సబ్బవరం: మండల కేంద్రంలో భాగమైన సాయినగర్‌లో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడునని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ శివాజంనేయస్వామి 145వవార్షికోత్సవం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.6,000/-, కాపుశెట్టి దుర్గా ప్రసాద్ ఆర్థిక సహాయంతో రెండవ బహుమతి కర్రిబాబు (ఎంపీటీసీ) రూ.4,000/- ఆర్థిక సహాయంతో మూడవ బహుమతి రూ.3,000లు యర్రంశెట్టి రాము ఆర్థిక సహాయంతో ఈ టోర్నమెంట్ నిర్వహించబడునని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న విజేతలకు అదే రోజు సాయంత్రం బహుమతులు అందజేయబడునని తెలిపారు. ఆసక్తి కలవారు ముందుగా ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**
**9703415533, 9133663566**

శ్రీశ్రీశ్రీ శివాంజనేయ 14వవార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడునని ఆలయ ధర్మకర్త మైసర్ల అప్పలరాజు మండల కేంద్రంలో గురువారం తెలిపానెరు. స్వామి వారికి ఉదయం 6గంటల నుండి పూజలు, అభిషేకములు, సింధూర పూజ, తమల పాకులతో ప్రత్యేక పూజలు జరుగునని తెలిపారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు, భజన కార్య క్రమం, శనివారం సాయం త్రం 6 గంటల నుండి బాలనాగమ్మ బుర్రకథ కడురమ్యంగా ప్రదర్శిం చబడునని, సాయంత్రం భారీ మందుగుండు సామగ్రి కాల్చబడుననియు మొత్తం మీద ఈ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరుగునని తెలిపారు.

# 39వవార్డులో ఘనంగా బాబూ జగ్జీవనరామ్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గశీ 39 వ వార్డు మాధవధార లో ఎస్‌సి సెల్ కమిటీ అధ్యక్షులు తాటి పూడి వేంకటకనకరాజు ఆద్వర్యంలో బాబు జగ్జీవన రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిది గా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ సనపల చంద్రమౌళి గారు పాల్గొన్నారు బాబు జగ్జీవన రామ్ ఫొటోకు అనంతరం పులామాలా వేశారు. ఈ సందర్భామము గా ఆయన మాటలాడుతూ. ఆయనపార్లమెంట్ లో నలబైఏళ్ళు వివిధ మంత్రి పదవులు చేయడం సామన్య విషయం కాదు అని, దళతలు కోసం పోరాడారు దళితలు కోసం బతికారు అని ఈ సందర్భంగా మహానుభావుని గుర్తు చేసుకోవడం చాల ఆనందముగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సీనియర్ నాయకుడు జి.సింహాద్రప్పడు, 41 వ వార్డ్ అధ్యక్షలు చల్లా ఈశ్వరావు ,39 వ వార్డ్ మహిళా అద్యక్షురాలు పప్పల సునీత ,సిటీ కార్యవర్గ కార్యదర్శి పైడి ప్రతాప్, మాజీ యు.టి.ఎఫ్ అధ్యక్షులు పైడి కృష్ణారావు, వార్డ్ అనుబంధ యువత కమిటీ అధ్యక్షలు మైలపల్లి శ్రీనివాసరావు, గుంపుల శరత్ బాబు, పోలిసేట్టి నాగబుషణ,చిన్నంనాయుడు,బి.నారాయణరావు ,బి.మురళి, రూప, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.310 /2017**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Anakapalli Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.G.Demullu &Others ...Opponents**
**OP7: Koneti Nageswa a Rao, S/o.Adinarayana, Hindu, Aged 50 years, R/o.Gonduru Colony, Opp:ST.Anm's School, Paderu,Visakhapatnam (Dist).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court orde notice to you throurgh this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **23-04-2018 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :23-04-2018**

**Sri.A.VENKATESWARA RAO,**
**&Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**IN THE HONOURABLE COURT OF THE VI ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.1362/2017**

**Between:**
**MADETI SANTHOSH KUMAR ...Plaintiff**
**And:**
**M.RAMANA & ANOTHER ...Defendants**
**To,**
**DEFENDANTS No.1 and 2 :**
**D-1 M.RAMANA S/o. M.Ramu Naidu, Hindu, aged about 50 years, D.No.10-8/2, Near Saibaba Temple, Karasa Road, NAD, Visakhapatnam, Office: Desig:Transport Constable, Emp. ID No.0053, Transport Dept. Govt. of AP, O/o. R.T.O, Near Kothuru Jn., Anakapalli, Visakhapatnam Dist.**
**D-2 M.MANGAMMA W/o. M.Ramana, Hindu, aged about 45 years, D.No.10-8/2, Near Saibaba Temple, Karasa Road, NAD, Visakhpatnam.**

**SUIT SUMMON**

Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of **Rs.3,36,533/-** with interest and costs. Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **01-05-2018 at 10.30 A.M.** In default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO,**
**Advocate,**
**D.No.44-45-35,**
**Narendra Nagar,**
**Visakhapatnam-16.**

# ఘనంగా బాబూజగ్జీవన్ జయంతి



యానాం : దివంగతనేత మాజీ ఉపప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను యానాంలో ఘనంగా నిర్వహించారు. గురు వారం ఉదయం స్థానిక ఫెర్రీ రోడ్డులోని భీమ్‌నగర్ ఏటిగట్టు రోడ్డు మార్గంలో గల బాబూ జగ్జీవన్‌రావు విగ్రహానికి పుదుచ్చేరి ఆరోగ్యశ్శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లంకా వెంకన్నబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. ఆనందరావు, దరియాలతిప్ప రైతు సంఘ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారి కాలేసాయి నాద్, ప్రజాపనులశాఖ ఇఇ రామదాసు, లంకా క్రిష్ణారావు, ఎం. అప్పారావు, జి. వెంకటరమణ, పలు ఉద్యోగ సంఘాల నాయకులు, భీమ్‌నగర్, వికాస్‌నగర్, గ్రామపెద్దలు పూలమాలలువేసి నివాళులర్పించినవారిలో ఉన్నారు.

# స్మశానవాటికపై ఇరువర్గాల మధ్య వివాదం పరిశీలించిన అధికారులు

తాళ్లరేవు : నీలపల్లి పంచాయతీ పరిధిలో తానేటి కాలువ సమీపంలో దశాబ్దాల తరబడి ఉన్న దళితుల స్మశానవాటిక వద్ద ఇరువర్గాల మధ్య వివిదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నీలపల్లి రేవువారి పేటకు చెందిన స్మశానవాటికను పాతస్థలంలోనే ఉంచాలని సర్పంచ్ రేవు మల్లేశ్వర వర్గం, తొలగించాలని మాజీ సర్పంచ్ బి. నీలకంఠ సుబ్రమణ్వేశ్వరావు వర్గానికి చెందిన వారు ఆందోళన చేసారు. దీంతో తాహశీల్దార్ లోధాజోసఫ్, ఎంపిడిఒ సిహెచ్ చినబాబులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాల వాదనలను విన్నారు. ఎన్నోఏళ్ళుగా రేవువారి పేట దళితలకు తానేటి కాలువను ఆనుకొని ఉన్న స్మశాన వాటికను తొలగించవద్దని దళితులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. మంచినీటి చెరువుకు అనుకొని స్మశాన వాటిక ఉండటంతో నీరు కలుషితం అవుతాయని మరోవర్గం తెలిపాయి. ఇరువర్గాల వాదనలు విన్న అధికారులు ఏటూ తెల్చకుండా వెనుతిరిగారు. అనంతరం ఇరువర్గాలు ఘర్షణకు దిగడంతో తోపులాట జరిగింది. ఎవరివర్గంవార్నివారు సముదాయంచడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ విషయంపై తాహశీల్దారు వివరణకోరగా స్థల వివాధం సర్వేచేస్తామన్నారు. పూర్వికుల నుండి రేవువారి పేట దళితులకు ఉన్న స్మశాన వాటికను అక్కడ నుండి తొలగించడం సాధ్యం కాదని ఆయన తెలిపారు.

# అమెరికా వర్సిటీ ప్రెసిడెంట్‌గా ఏయూ పూర్వవిద్యార్థిని



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థిని ఆచార్య నీలి బెండపూడి అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆఫ్ లూయిస్‌విల్లీ (కెంటకీ) కి 18వ ప్రెసిడెంట్‌గా నియమితులైనట్లు ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య చల్లా రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నీలి బెండపూడి కాన్సాస్ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ వైస్ చాన్సలర్‌గా పనిచేస్తున్నారు. ఆచార్య నీలి బెండపూడి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎంబిఏ పూర్తిచేశారు. వర్సిటీ ఆంగ్ల విభాగం విశ్రాంత ఆచార్యులు టి.రమేష్ దత్తా, ఆచార్య పద్మ దత్తాల కుమార్తె నీలి బెండపూడి. ఆచార్య రమేష్ దత్తా ఏయూ జర్నలిజం విభాగం వ్యవస్థాపక విభాగాధిపతిగా సైతం సేవలు అందించారు. మే 15వ తేదీన ఆమె లూయిస్ విల్లీ వర్సిటీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా నీలి బెండపూడిని వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఆర్ట్స్ కాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య చల్లా రామ కృష్ణలు అభినందించారు.

# దళితుల రాజకీయ సాధికారతకు జగజ్జీవన్‌రామ్ కృషి



ఆలమూరు : దేశంలో దళితుల రాజకీయ సాధికారతకు కృషిచేసిన మహనీయుడు బాబూ జగజ్జీవన్‌రామ్ అని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల పరిధి పెనికేరులో గురువారం జరిగిన బాబూ జగజ్జీవన్‌రామ్ 110వ జయంతోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జగజ్జీవన్‌రామ్ అయిదు దశాబ్దాలు చట్టసభల సభ్యుడిగా, 3 దశాబ్దాలుపైగా కేంద్రమంత్రిగా వివిధ శాఖల బాధ్యతలు నిర్వహించారన్నారు. కేంద్ర వ్యవసాయ, ఆహారమంత్రిగా దేశంలో హరిత విప్లవానికి సానుకూల పరిస్థితులు ఏర్పరచి ఆహార సమస్య పరిష్కారానికి కృషి చేసారన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరము కృషి చేయాలని ఆయన అన్నారు. ముందుగా జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, రాష్ట్ర వైయస్సార్‌సిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, రావులపాలెం ఎంపిపి కోట చెల్లయ్య, నర్సిపూడి, సంధిపూడి సర్పంచ్‌లు డెక్కపాటి పాప, ఎలుగుబంటి నాగమణి బుజ్జి, వైయస్సార్‌సిపి నాయకులు చల్లా నానాజీ, మోరంపూడి మధు, తోరాటి లక్ష్మణరావు, నైనాల శ్రీరామచంద్రమూర్తి, నమ్మిరాజు, చిలుకూరి సుబ్బారాయుడు, జుత్తుగ శ్రీనివాసు, కాండ్రేగుల శ్రీనివాస్, చవ్వాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం ఆలమూరులో జరిగిన కార్యక్రమంలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త వంటిపల్లి పాపారావు, ఎఎమ్‌సి ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం

యానాం : వివిధ క్రీడాపోటీలలో గెలుపొందిన విజేతలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్ నేషనల్ ఇండోర్ స్టేడియంలో సాయి స్పోర్ట్స్ సంస్థ నిర్వహించిన షటిల్ బాట్మింటన్, బాల్‌బాట్మింటన్, వాలీబాల్, పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్, సాయి స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి రాయుడు, ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసు, రాజీవ్‌గాంధీ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. గుత్తుల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పర్యాటక యాత్రను ప్రారంభించిన మంత్రి మల్లాడి

యానాం : జిల్లాలోని వివిధ పర్యాటకప్రాంతాలను వీక్షించేందుకు బయలుదేరిన విద్యార్థుల టూరిజం యాత్రను పుదుచ్చేరి పర్యాటకశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు జెండాఊపి ప్రారంభించారు. గురువారం ఉదయం స్థానిక మహాత్మాక గాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో విద్యాశాఖ ఏర్పాటుచేసిన పర్యాటక బస్సు యాత్రలో విద్యార్థులు అన్ని ప్రాంతాలను క్షుణంగా పరిశీలించాలని మంచి విషయాలను గుర్తించుకోవాలని అధికారుల అనుమతి లేకుండా విద్యార్థులు బయటకు వెళ్ళగూడదని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సుకుమార్‌కు డాక్టరేట్

యానాం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గణతశాస్త్ర సహాయ లెక్చరర్‌గా పనిచేస్తున్న మునగల సుకుమార్‌కు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రధానం చేసిందని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి. భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఎన్‌ట్రోఫి జనరేషన్ ఎనాలిసిస్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వచ్చిందన్నారు. గణితశాస్త్ర విశ్రాంతి లెక్చరర్ ఎస్. విజయవర్మ పర్యవేక్షణంలో పరిశోధన జరిగిందని ఐఐటి ధనబాందు గణిత శాస్త్ర విభాగ లెక్చరర్ పెండియాల శ్రీనివాసరావు మౌలిక పరీక్షా ముఖ్యపరిశీలికుడుగా వ్యవహరించారన్నారు. సుకుమార్‌ను గణితశాస్త్ర విభాగాధిపతి క్రిష్ణవేణి తోటి లెక్చరర్‌లు అభినందించారు.

# ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

పెద్దాపురం : పెద్దాపురం పోలీసు పరిధిలోగల ఎడిబి రహదారి లోగల పుట్టగొడుగుల పరిశ్రమ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు డీ కొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైనాయి. పోలీసుల వివరాలు ప్రకారం గోకవరం గ్రామానికి చెందిన వెంకటేశ్ కుటుంబ సభ్యులతో పెద్దాపురం నుండి మహేంద్రవరం వెళ్తుండుగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న బి.సంపత్ పెద్దాపురంవైపు వస్తుండగా రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురు గాయపడ్డారు. వారికి పెద్దాపురం ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణభగవాన్ తెలిపారు.

## ఏప్రిల్ 15 నుండి వ్యాపార సంస్థల లైసెన్సుల పరిశీలన

పెద్దాపురం : పట్టణంలో వ్యాపార సంస్థలవారు ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోకపోతే ఈ నెల 15 నుండి తనిఖీలు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమీషనర్ శేషాద్రి తెలిపారు. ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేయించుకోనివారు ఈ నెల 15 లోగా 50 శాతం అపరాధ రుసుము చెల్లించాలి లేనియెడల విజలెన్సు అధికారులు సమన్వయంతో దాడులుచేసి కేసులు నమోదుచేయబడునని, చట్టపరమైన చర్యలు తీసుకోబడునని కమీషనర్ తెలిపారు.

# సత్యదేవున్ని దర్శించిన సబ్ కలెక్టర్

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ శ్రీ సాయికాంత్ వర్మ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనము అనంతరం వేదపండితులు వేదాశీస్సులు అనంతరం ఈవో స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆరై భాస్కర ప్రసాద్, సీసీ గణపతి,టెంపుల్ ఇన్స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన మేజిస్ట్రేట్ సుబ్బారావు

ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరులోని ప్రధాన రహదారి వినాయకుడి గుడి వద్ద గురువారం చైతన్య వేదిక, ఆలమూరు, ఆలమూరు మండలం వారి ఆధ్వర్యంలో జైకిసాన్, జైజవాన్, జైకర్షక్ మజ్జిగ చలివేంద్రాన్ని (కూలింగ్ మినరల్ వాటర్‌తో) స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్. సుబ్బారావు ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అన్నివర్గాల ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# డా.బాబు జగజ్జీవన్ రావు మహోను భావుడు

## భాజాపా జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య

కాకినాడ : భారత ఉప ప్రధాని స్వర్గీయ డా.బాబు జగజ్జీవన్‌రావు మహోను భావుడని స్వాతంత్ర్యంకు ముందుకూడా అనేక ఉద్యమాల్లో పోరాటాలు జరిపిన యోధుడన్నారు. స్థానిక రేచర్ల పేటలో గురువారం భాజాపా ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జగజ్జీవన్‌రావు 40 సంవత్సరాలపాటు పార్లమెంట్ అనుభవం కల్గిన వ్యక్తి ఉప ప్రధానిగా సేవందించారన్నారు. మూఢ నమ్మకాలు ,సామాజిక వివక్షత, అసమానతలు లేని ఒక స్వేఛ్ఛాయుత ప్రజాస్వామ్మ సోషలిస్టు సమాజ నిర్మాణం జరగాలని ఆయన కోరారన్నారు.క్విట్ ఇండియా ఉద్యమంలో సాధించు...లేక మరణించు అనే నినాధాన్ని మిన్నంట్టించి వ్యక్తిఅన్నారు. ఈ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వ అణిచివేతల్ని ఖండిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకోసం అనేక సభులు ,సమావేశాలు ర్యాలీలు నిర్వహించారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చఅధ్యక్షులు పి. చెరియన్, కృష్ణ, డి.శ్రీనివాస్, గిరిజన మోర్చ అధ్యక్షుడు జి.త్రినాద్‌దేవ్, రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు కోరాడ లక్ష్మి తులసి, కర్రిపాపారావు, చెక్కా రమేష్, యువమోర్చ ఉపా ధ్యక్షులు అనపర్తి వెంకటేష్, బండారు భాస్కర్,చీపూరి అరుణ,వాసు తదితరులు పాల్గొన్నారు.



# జగ్జీవన్‌రామ్‌కు ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళి



విజయవాడ: జిల్లాలో జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విజయ వాడ జలవనరుల శాఖా విడిది కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితులు, పేదల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి జగ్గీవన్‌రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయనిమంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు.

# 40వ వార్డులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.....



కంచరపాలెం: జివిఎంసి 40 వార్డు పరిది మర్రి పాలెం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు గురువారం ఉదయం ఘణంగా నిర్వహించారు. ఈమేరకు బీజేపీ వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 111 వ జన్మదిన వేడుకలను పురష్కరించుకొని మహారాణీ వీధిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పులమాలలు వేసి అంజలి ఘటించారు. బారత మాజీ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఈసందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బి.ఆర్. అంబేడ్కర్ మెమో రియల్ క్లబ్ అద్యక్షులు ఉప్పాట అచ్చుతరావు, కైలాష్ స్థానికులు పాల్గున్నారు.

# ఘనంగా డా.బాబూ జగజ్జీవన్ రామ్ 111 వ జయంతి ఉత్సవాలు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో డా.బాబూ జగజ్జీవన్ రామ్ 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న మినీ పార్క్ నందు ఉన్న డా.బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహనికి గ్రామ సర్పంచి రాజాల.గంగా భవాని, మండల రెవెన్యూ అధికారి సుజాత, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల. చిట్టిబాబు, వైసిపి నాయకుడు సరమర్ల. మధుబాబు, విగ్రహ దాత ఇండుగబల్లి. నూక రాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్ ఆర్వో సుజాత, ప్రెసిడెంట్ రాజాల.గంగాభవాని మాట్లాడుతూ డా.బాబూ జగజ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమించిన మహనీయుడు, ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరై బాస్కర ప్రసాద్, రవి మాష్టారు, నేతి.బాబి మరియు ఇతర నాయ్యుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



రావులపాలెం: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు కోట చెల్లయ్య అధ్యక్షతన బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా తహశీల్దార్ సిహెచ్ ఉదయ భాస్కర్, జెడ్‌పిటిసి సాకా ప్రసన్న కుమార్‌లు హాజరయ్యారు. ముందుగా జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు గడిస్తూ ఎన్నో కష్టాలను అధిగమించి ఎదుట వారికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజానికి తమ వంతు కృషి చేయాలన్నారు. మండల పరిధిలోగల పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం, గోపాలపురం, ముమ్మిడి వరప్పాడు, ఈతకోట, దేవరపల్లి, రావులపాడు, ఊబలంక, కొమరాజు లంక గ్రామాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అన్నసమారాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.టి.సిలు కొండేపూడి రామకృష్ణ, యార్లగడ్డ సునీత, యార్లగడ్డ జగజ్జీవన్ రామ్, ఎస్.సి సెల్ మండల అధ్యక్షుడు గాడి క్రిష్టాఫర్, మాసాబత్తుల ఆనందరావు, ఎమ్.పి.డి.ఓ సూపరిండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు జ్యోతిబసు, పి.అమృతరావు, యార్లగడ్డ ప్రసాద్, యార్లగడ్డ సుధాకర్, నేపూరి రాజేష్‌కుమార్, గంటి శ్రీను, గల్లా రాజు, కొల్లి పెదలింగయ్య, కొల్లి వెంకటేశ్వరులు, గాలింకి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రైల్వే సమ్మె

ఫ్రాన్స్‌లో రైల్వే కార్మికుల సమ్మె రాకపోకలకు భారీగా అంతరాయం కలిగించడమే కాదు, ఆర్థిక విధానాలపై మరోసారి చర్చను ముందుకుతెచ్చింది. ఒక్క ఫ్రాన్స్‌లోనే కాదు, యూరప్ దేశాలన్నీ సంస్కరణలకు వ్యతిరేకంగా రైల్వే కార్మికులు, ఇతర రంగాల సిబ్బంది సాగిస్తున్న సమ్మెను గమనిస్తున్నాయి. రైల్వే కార్మికులు నిరసన సూచకంగా ఒకటి రెండురోజులు సమ్మె సాగించి వదిలివేయడంలేదు. నాలుగు ప్రధాన యూనియన్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో మూడు నెలల పాటు విడుతల వారి సమ్మెను ప్రకటించాయి. ఐదు రోజుల పని దినాలలో రెండు రోజుల లెక్కన సమ్మె సాగిస్తూ మూడు నెలల కార్యాచరణను చేపట్టాయి. రైల్వేలోని 77 శాతం మంది డ్రైవర్లు సమ్మె చేస్తున్నారు. దీంతో దేశవిదేశాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. రైల్వేతోపాటు కొన్ని ఇతర రంగాల కార్మికులు కూడా ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సమ్మెకు దిగారు. సంస్కరణల ఎజెండాను కచ్చితంగా అమలుచేయాలని నిర్ణయించుకున్న మాక్రాన్‌కు రైల్వే సమ్మె పెద్ద సవాలు. ఫ్రాన్స్‌లో యూనియన్ల ప్రభావం ఎక్కువే. కార్మికుల నిరసన భారీ ఎత్తున ఉంటుందని తెలిసినప్పటికీ, మాక్రాన్ ధైర్యంగా కనిపించడానికి కార ణం ఉన్నది. కార్మిక సంఘాలు పూర్వంతో పోలిస్తే చాలావరకు ఆదరణ కోల్పోయాయి. గతంతో పోలిస్తే ఇతర రవాణా వ్యవస్థలు పెరిగాయి. అందువల్ల సంస్కరణల దశ ప్రారంభమైనప్పుడు ఫ్రాన్స్ కార్మికులు 1995లో చేపట్టిన సమ్మెతో పోలిస్తే, తాజా నిరసన పట్టించుకోదగినది కాదని కొందరు వాదిస్తున్నారు. అయితే రైల్వే కార్మికుల సమ్మె విజయవంతం అవుతుందా కాదా అనే అంశానికే పరిశీలకులు పరిమితం కావడం లేదు. కార్మికుల సమ్మెపట్ల సమాజం ఏ విధంగా స్పందిస్తుందనేది ఇంకా విస్తృతమైన అంశం. పాత రాజకీయపక్షాలతో రోత పుట్టిన ఫ్రాన్స్ ప్రజానీకం దాదాపు ఏడాది కిందట కొత్త ఉద్య మం ప్రారంభించిన మాక్రాన్‌కు పట్టంకట్టింది. కానీ ఫ్రాన్స్ అధ్యక్షుడై ఏడాది తిరుగకముందే మాక్రాన్ పట్ల ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా మారిందని తాజా సర్వేలు చెబుతున్నాయి. మాక్రాన్ అధికారం చేపట్టిన నాటినుంచి కార్మి క చట్టాలను మార్చడం ప్రధాన కార్యక్రమంగా చేపట్టారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా హైర్ అండ్ ఫైర్ విధానాలను అమలుచే యడానికి వీలుగా చట్టాలను సవరిస్తున్నారు. పరిశ్రమలలో కార్మిక కమిటీలు వేసి, యూనియన్లతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. దీంతో మాక్రాన్ విధానాల పట్ల ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో రైల్వే సమ్మెకు సమాజంలో ఎంతమేర సానుభూతి వ్యక్తమవుతుందనే ఆసక్తి వ్యక్తమవుతున్నది. రైల్వే రంగా న్ని ప్రైవేటీకరించే క్రమాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. ప్రైవేటీకరణ ప్రభావం ప్రయాణికులపై ఉంటుంది కనుక సమ్మెకు మద్దతు వ్యకమవుతుందని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ఒక్క రైల్వే రంగమే కాదు, మిగతా రంగాలను కూడా ప్రైవేటీకరించడం సాగుతూనే ఉంటుంది. అందువల్ల ఈ ప్రైవేటీకరణ ఎంతమేరకు సమర్థనీయమనే స్థాయిలో చర్చ సాగుతున్నది. ఫ్రాన్స్‌లో రైల్వే ప్రైవేటీకరణ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండటానికి కారణం బ్రిటన్ ప్రజల అనుభవం. బ్రిటన్‌లో రైల్వే ప్రైవేటీకరణ కార్యక్రమం అతి సంక్లిష్టంగా సాగడమే కాదు, అత్యంత చేదు అనుభవా న్ని మిగిలించింది. ఇంగ్లిష్ చానెల్‌కు అవతలివైపున ఉన్న బ్రిటిష్ ప్రజల అనుభవం వల్ల ఫ్రాన్స్ లో కూడా రైల్వే ప్రైవేటీకరణ అంటేనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. సాధారణంగా ప్రభుత్వరంగ సంస్థల్లో సమర్థత తక్కువగా ఉంటుందనీ, సేవలు అందవనీ ప్రచారం సాగింది. ప్రైవేటురంగమైతే సేవలు చక్కగా అందడమే కాకుండా, ప్రభుత్వ సొమ్ము వృథా కాదనే అభిప్రాయం కూడా ఏర్పడి ఉంది. కానీ బ్రిటన్ ప్రజల అనుభవాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. బ్రిటన్‌లో రైల్వే ప్రైవేటీకరణ దశలవారీగా 1979 నుంచి 1997 వరకు సాగింది. మొత్తం రైల్వే రంగాన్ని ఏ ఒక్క సంస్థకు అప్పగించడం సాధ్యం కాదు కనుక, ముక్క లుముక్కలుగా చేసి వివిధ సంస్థలకు అప్పగిస్తూ పోయారు. వివిధ సేవలను కూడా ప్రైవేటు సం స్థల చేతిలో పెట్టారు. ప్రైవేటు సంస్థలు లాభాలు దండుకుంటున్నాయే తప్ప, సౌకర్యాలను పట్టించుకోవడం లేదు. ప్రయాణ, రవాణాచార్జీలు భారీగా ఉంటున్నాయి. ప్రైవేటీకరించిన తర్వాత కూడా రైల్వే వ్యవస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వ నిధులను కూడా భారీగా అందించవలసి వస్తున్నది. అందువల్ల ఇప్పుడు బ్రిటన్‌లో అనేకమంది రైల్వేరంగాన్ని మళ్ళా జాతీయం చేయాలని బలంగా కోరుతున్నారు. రైల్వేతోపాటు జాతీయ ఆరోగ్య సేవల రంగంలోనూ ప్రైవేటీకరణ ఫలితాలు దారుణంగా ఉన్నాయి.

# విశాఖ వినాశనానికే బిజెపి కృషి

**స్టీల్‌ప్లాంట్, డిసిఐ ప్రయివేటుకు వ్యతిరేకంగా చంద్రబాబు పోరాడాలి**

**ఢిల్లీని ముట్టడించైనా స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటాం**

**విశాఖ స్టీల్ మార్చ్ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్**




విశాఖపట్నం : విశాఖ ఉక్కు.. అంధ్రుల హక్కు అంటూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న పరిశ్రమను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా అమ్ముతామంటే చూస్తూ ఊరుకోబోమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్ హెచ్చరించారు. విశాఖ స్టీల్ మార్చ్ పేరిట గురువారం స్టీల్‌ప్లాంట్ గేట్ నుండి గాజువాక, ఎయిర్‌పోర్టు, ఎన్ఎడి కూడలి మీదుగా ఆర్టీసి కాంప్లెక్స్ దరి సెంట్రల్ పార్కు వరకు సుమారు 5 వేల మంది కార్మికులు చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్మికుల పట్టుదల చూస్తే ఖచ్చితంగా స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం కాకుండా కాపాడుకోగలమన్న నమ్మకముందన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో 10 శాతం వాటాలను అమ్మడం ద్వారా నిధులు సమకూర్చుకుంటామని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పెట్టడంపై మండిపడ్డారు. చైనాకు ఇనుప ఖనిజాన్ని అమ్ముకున్న గాలి జనార్థన్‌రెడ్డి, దక్షిణ కొరియా సంస్థకు గనులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం గర్వించే స్థాయిలో నాణ్యమైన ఇనుము ఉత్పత్తి చేస్తూ విదేశీ మారకం ద్రవ్యం, వేలాది కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తున్న స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకపోవడం ఇదెక్కడి న్యాయమన్నారు. ఒరిస్సా, ఎపిలోని కడప, అనంతపురంలోనూ, పశ్చిమ బెంగాల్‌లోనూ ఇనుప గనులున్నాయన్నారు. 10 శాతం వాటాల అమ్మకానికి వ్యతిరేకంగా, సొంత గనులు కేటాయించాలంటూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామన్నారు. విదేశీ, స్వదేశీ కార్పొరెట్‌లకు ఊడిగం చేస్తున్న మోడీ, చంద్రబాబు ప్రభుత్వాల కన్ను తెరిపించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామన్నారు. విశాఖ అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్‌ది కీలకపాత్ర అన్నారు. ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమ అన్నారు. 2014 ఎన్నికల్లో విశాఖను అభివృద్ధి చేస్తారనుకుని ఇక్కడి ప్రజలు బిజెపి ఎంపి అభ్యర్థిని గెలిపిస్తే ఇవాళ ఆ పార్టీ విశాఖ వినాశనానికి కృషి చేస్తోందన్నారు.. డిసిఐని ప్రయివేటీకరిస్తున్నారని, దీన్ని నిరసిస్తూ వెంకటేష్ అను కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ప్రయివేటు చేస్తే జింక్ పరిశ్రమ ఏమైందో అందరికీ తెలుసన్నారు. విశాఖ పోర్టును కుదిస్తున్నారని, హిందూస్తాన్ షిప్‌యార్డుకు వర్క్ అర్డర్లు లేకుండా చేస్తున్నారన్నారు. ఏ పునాదులపై విశాఖ అభివృద్ధి చెందిందో ఆ పునాదులనే లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నిత్యం దేశ భక్తి గురించి మాట్లాడే బిజెపి చేస్తున్నది దేశ ద్రోహం కాదా? అని ప్రశ్నించారు. బిజెపి వినాశకర విధానాలను తిప్పికొట్టేందుకు ఇక్కడ పాదయాత్ర చేయడమే కాకుండా ఢిల్లీ వచ్చి పార్లమెంటును ముట్టడించి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామన్నారు. చంద్రబాబు నాయుడు పరిశ్రమల కోసం సింగపూర్, జపాన్, చైనా, అమెరికా తిరుగుతుంటారని, విశాఖలో ఉండే పరిశ్రమలు ప్రయివేటుపరం చేస్తుంటే మాత్రం ఆయన పట్టించుకోవడం లేదన్నారు. డిసిఐ ప్రయివేటీకరణపైనా, స్టీల్‌ప్లాంట్ పది శాతం వాటాల అమ్మకాలపైనా చంద్రబాబు ప్రభుత్వం పోరాటం చేయాలని హితవు పలికారు. ప్రయివేటు విధానాలను అనుసరించినందునే కాంగ్రెస్‌ను ఓడించామన్నారు. ప్రభుత్వ రంగం పుట్టింది చావడానికే అని మోడీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. పద్ధతి మార్చుకోకుంటే మోడీ ప్రభుత్వాన్ని కార్మికులు దించుతారన్నారు. కేంద్ర అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని పోరాడుతుందన్నారు.



అమరావతి, పోలవరం నిర్మాణంలో విశాఖ స్టీల్ వాడలేదేం ? సిహెచ్ నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెండ్ల రూపంలో విశాఖ స్టీల్ ప్లాంట్ 37006 కోట్లు సమకూర్చిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు అన్నారు. కానీ దీనికి సొంత గనులు కేటాయించకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టాల్లోకి నెడుతూ నాటకాలాడుతున్నాయని ధ్వజమెత్తారు. స్టీల్ పరిరక్షణకు ఒక్క అందులోని కార్మికులే కాకుండా విశాఖలోని అన్ని పరిశ్రమల కార్మికులు ఏకమవుతారని పాదయాత్ర ద్వారా రుజువైందన్నారు. సొంత గనులకోసం పెట్టుకున్న 7 దరఖాస్తులను ప్రభుత్వాలు తిరస్కరించాయన్నారు. 29 సార్లు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు ఒక్కసారైనా విశాఖ స్టీల్‌కు సొంత గనుల గురించి అడిగారా? అని ప్రశ్నించారు. సొంత గనులు లేక ఒక్కో టన్ను ఖనిజానికి రూ.4 లేదా 5 వేలు ఖర్చు చేస్తోందన్నారు. అదే సొంత గనులున్న చోట టన్నుకు కేవలం రూ.500 ఖర్చు సరిపోతుందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణంలోనూ విశాఖ స్టీల్‌ను వాడకుండా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కమిషన్ల కోసం వేరే స్టీల్‌ను తెప్పిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అమరావతికి దండయాత్ర, ఢిల్లీ కోటను ముట్టడిస్తాం. ప్రభుత్వ పరిశ్రమల్లో కార్మికులు పని చేయడం లేదని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అంటున్నారని, ఈ ఏడాది 4 లక్షల టన్నుల స్టీల్‌ను కార్మికులు తమ రక్తాన్ని దారపోసి ఉత్పత్తి చేయడం కనిపించలేదా అన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు అనేక అవార్డులు కూడా వచ్చాయన్నారు. దాదాపుగా రూ.2 లక్షల కోట్ల విలువైన స్టీల్ కంపెనీని రూ.4890 కోట్ల విలువగా చూపించి అమ్ముతామని చెప్పడానికి బిజెపి ప్రభుత్వానికి మనసెలా వచ్చిందన్నారు. ఈ సభకు స్టీల్‌ప్లాంట్ గుర్తింపు సంఘం అధ్యక్షుడు అయోధ్య రామ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమణి బెహరా, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం జగ్గునాయుడు, అధ్యక్షులు కుమార్, ఉపాధ్యక్షులు గంగారావు, సిఐటియు జిల్లా నేత కె లోకనాథం, స్టీల్ ప్లాంట్ సిఐటియు అధ్యక్షులు ఎన్ రామారావు, కోటేశ్వరరావు, శంకర్రావు, కె.ఎం.శ్రీనివాసరావు,గణపతిరెడ్డి, బొడ్డు పైడిరాజు, ప్రకాశ్, పాండు, కె సింహాచలం, వేలాది మంది స్టీల్ కార్మికులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి విశాఖ పోర్టు డాక్&ఎంప్లాయిస్ యూనియన్, బిహెచ్‌పివి ఎంప్లాయిస్ యూనియన్, హెచ్‌పిసిఎల్ ఎంప్లాయిస్ యూనియన్, షిప్‌యార్డు ఎంప్లాయిస్ యూనియన్, డిసిఐ నాన్ ఎగ్జికూటీవ్ ఎంప్లాయిస్ యూనియన్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్, మెడికల్ రిప్స్, ఆశ, ఆంగన్‌వాడీ, స్కీం వరక్లు, ఆటో వర్కర్స్ యూనియన్, మహిళాసంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు మద్దతు తెలియజేసాయి.

## కవి సమయం

### గగన కుసుమం

సాక్షిగా వస్తాను
ఈ భువనం నుండి గగనానికి
సామాన్యుడి బతుకుని
కన్నీటి నదిలో
కష్టాల నావపై
పయనింప చేస్తున్న
రాజకీయ నాయకుల చరిత్రలను
వివరించడానికి
సాక్షిగా వస్తాను
విద్య వినయములకు
స్వస్తి చెప్పి
తప్పుదోవ పడుతూ
మత్తు గమ్మత్తులకు
చిత్తు చిత్తుగా
బానిసలవుతున్న
యువతీయువకుల
విలాసాలను
విశదీకరించడానికి
సాక్షిగా వస్తాను..

**ఆకాశం సత్యప్రకాష్**
9985585552

## పంచాంగం

మాసం : ఛైత్ర; తిథి : షష్ఠి రా.8.49; జ్యేష్ఠ ఉ.11.43; రా.వ.8.31ల 10.17.

**శుక్రవారం 06-04-2018**

a **మేషం** : మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. శ్రీమతి శ్రీవారు ఆరోగ్య విషయంలో ఆందోళన పడతారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు.

b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివాహితులకు అనుకూలం. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టిసారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.

e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మిత్రులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసుకుంటుంది. వాహన యోగం పొందుతారు.

e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెలకువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చుకుంటారు.

i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందుతారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి.


j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవతారు.

k **కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్ని హితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహిం చండి. విదేశీ యత్నాలు ఫలించగలవు.

L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందు తారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. బంధు మిత్రుల కలయికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం,

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శు భప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

# ఎన్ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభం ..

## పనులను పర్యవేక్షించిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ,వుడా విసి బసంత్ కుమార్ ..



మర్రిపాలెం: ఎన్ .ఏ .డీ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రాంరభమయ్యాయి .ఎన్ఎడి కొత్తరోడ్ జంక్షన్లో విజయ నిర్మాణ్ కంపెనీ యాజమాన్యం ప్రత్యేక పూజలు చేసి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రారంభించింది. ఈ పనులను పర్యవేక్షించిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు వుడా విసి బసంత్ కుమార్ .ఈ మేరకు బసంత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఎన్ఐటి ప్రొఫెసర్స్ వరంగల్ బృందం ఈ ప్రాజెక్ట్ మేరకు పర్యటించింది అని ఈ మేరకు పూర్తి స్థాయిలో ఈ నిర్మాణ పనులను ప్రాంరభించామని తెలిపారు .మరియు విజయ నిర్మాణ్ సంస్థ రు .రూ 150 కోట్ల వ్యయముతో ఈ నిర్మాణ పనులను వేపగుంటలో సుమారు 3 ఎకరాల స్థలంలో ప్రీకాస్ట్ పిల్లర్లను తయారు చేస్తున్నారని అన్నారు .ప్రస్తుతానికి బడ్జెట్‌లో గాని , డిజైనింగ్‌లో గానీ ఇటీవల చేసిన ప్రతిపాదన ప్రకారము ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరతిగతిన 18 నెలల్లోగా నాలుగు వైపులా రోడ్లు ఉండు విధముగా ఎలివేటెడ్ సంకెన్ రోటరీ విధానములో ఈ నిర్మాణం పూర్తి చేయుటకు పూర్తి కసరత్తు మొదలైందని తెలిపారు .శంకుస్థాపన అయిన నాటి నుంచి నేటి వరకు ఈ 4 నెలల వ్యవధి నుంచి పలు శాఖల అధికారులతో చర్చించామన్నారు .ముఖ్యంగా విద్యుత్ శాఖ, రైల్వే శాఖ ,భూగర్భ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపామన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ముందు అనుకున్న కాల వ్యవధిలోనే ఈ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు . కనుక ప్రజలు సానుకూలతగా వ్యవహరించి ఈ నిర్మాణ పనులకు సహకరించాలని కోరారు .

ఆరు వరుసల రోడ్లు ఉండేలా ఈ వంతెన నిర్మిస్తారు. ద్విచక్ర, త్రిచక్ర, తేలికపాటి నాలుగు చక్రాల వాహనాలు, భారీ వాహనాలైన లారీలు, బస్సులు, ట్రాలర్ వంటివి సునాయాసంగా వెళ్లేందుకు వీలుగా దీని నిర్మాణం జరగనుంది. భవిష్యత్తులో రానున్న మెట్రోరైలు ప్రాజెక్టు రైలు వారు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా ఈ ఫ్లైఓవర్ను డిజైన్ చేశామన్నారు ప్రస్తుతం ఎన్ .ఏ డి జంక్షన్ మీదుగా రోజుకు లక్ష 13 వేల 500 వరకు వివిధ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఇందులో 75 శాతం ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో కారు ఉన్నాయని మిగిలిన వాటిలో పన్నెండు శాతం బస్సులు, 13% శాతం భారీ వాహనాలు, లారీలు వగైరా తిరుగుతున్నాయని అనేది ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే నగరంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య తొలగుతుందని ప్రయాణికుల సమస్య తీరి సమయం బాగా ఆదా అవుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో విజయ నిర్మాణ్ సంస్థ చైర్మన్ విజయ్ కుమార్, ప్రాజెక్టు ఇన్చార్జ్ కృష్ణమోహన్ ,ఎండి అజయ్ కుమార్, ఆర్కిటెక్చర్ పెంటకోట భీమేష్ , కొణతాల శ్రీనివాసరావు , ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్, ట్రాఫిక్ సి.ఐ శ్రీనివాస్ సిబ్బంది , తదితరులు ఉన్నారు .



# ప్రజా సంకల్ప యాత్ర విజయవంతం కావలి .....

## వైకాపా నగర ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ



విశాఖపట్నం : వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై .ఎస్ .జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆ పార్టీ నగర ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ హాజ్ రక్షాబంధన్‌ను జగన్ మోహన్ రెడ్డి చేతికి కట్టారు. ఈ మేరకు వై .ఎస్ .జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర గురువారం ఉదయం గుంటూరు జిల్లాకు చేరుకోవడంతో జగన్‌ను కలసిన బర్కత్ అలీ రక్షా బంధన్ అందజేశారు. ఇటివలే హజ్మీర్ షరీఫ్ వద్ద నున్న హజ్రత్ క్వాజా గరీబ్ నవాజ్ దర్గా షరీఫ్ ఛాదర్ సమర్పించిన బర్కత్ అలీ అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి తెచ్చిన రక్షా బంధన్‌ను తమ నాయకుడు వై .ఎస్ . జగన్ కు అందజేశామని బర్కత్ ఆలీ తెలియజేశారు. ఈ పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకుని రాబోవు ఎన్నికల్లో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా చేస్తూ రాజన్న రాజ్యస్థాపనకు కృషి చేసే విధంగా ఈ పాదయాత్ర చేరుకుంటుందని బర్కత్ ఆలీ తెలియజేశారు.

# తెదేపా ఆందోళనతో వాయిదా పడినా రాజ్యసభ




దిల్లీ: విపక్షాల ఆందోళనలతో 21వ రోజు కూడా రాజ్యసభ ఎలాంటి కార్యకలాపాలు జరగకుండానే శుక్రవారానికి వాయిదా పడింది.

తెదేపా, వైకాపా, కాంగ్రెస్, అన్నాడీఎంకే సభ్యుల నిరసనలతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో తొలుత రాజ్యసభ ఛైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. అనంతరం డిప్యూటీ ఛైర్మన్ కురియన్ సభను మధ్యాహ్నం ప్రారంభించగా.. అప్పటికీ సభ అదుపులోకి రాలేదు. దీంతో ఆయన శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కావేరి నదీ యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలని అన్నాడీఎంకే సభ్యులు, ప్రత్యేక హోదాపై తెదేపా సభ్యులు ఆందోళనకు దిగారు. అయితే, రాజ్యసభ వాయిదా పడిన తర్వాత కూడా తెదేపా సభ్యులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు.

# ఆర్‌బీఐ వడ్డీరేట్లు యథాతథం

దిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం తొలి సమీక్షలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో సమావేశమైన ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాన్ని ప్రకటించింది. విశ్లేషకులు అభిప్రాయ పడినట్లుగానే ఆర్‌బీఐ వడ్డీరేట్లను పెంచ లేదు. అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చని కొందరు భావించినప్పటికీ అలాంటిదేమీ జరగలేదు. రెపో రేటును 6 శాతంగానే ఉంచింది. రివర్స్ రెపో రేటును కూడా 5.75శాతంగానే ఉంచేసింది. అలాగే నగదు నిల్వల నిష్పత్తి(సీఆర్ఆర్), చట్ట బద్ధ ద్రవ్య నిష్పత్తి (ఎస్-ఎల్ఆర్)లను 4శాతం, 19.5శాతం వద్ద యథాతథంగా ఉంచింది. 2019 ఆర్థిక సంవత్సరంలో 7.4శాతం జీడీపీ వృద్ధిరేటు నమోదవుతుందని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది. వృద్ధిరేటు ప్రథమార్ధంలో 7.3-7.4శాతంగా, ద్వితీయార్ధంలో 7.3-7.6గా అంచనా వేసింది. అలాగే 2018-19 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ప్రథమార్ధంలో 4.7-5.1శాతం మధ్య, ద్వితీయార్ధంలో 4.4 శాతం నమోదు కావొచ్చని అంచనా వేసింది. గతంలో దీన్ని 5.1-5.6శాతంగా అంచనా వేయగా ఈసారి అంచనాలను తగ్గించింది.

# ఏపీ టూరిజం ఓల్వో బస్సులు ప్రారంభించిన సీఎం



విజయవాడ: ఏపీ టూరిజం శాఖకు సరికొత్త ఓల్వో బస్సులు వచ్చి చేరాయి. ఏపీ సీఎం చంద్రబాబు పర్యాటక శాఖ మంత్రి అఖిల ప్రియతో కలసి ఈ బస్సులను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్లో 4 మల్టీ యాక్సిల్ ఓల్వా బస్సులను పర్యాటకులు కోసం అందించారు. ఏపీటీడీసీ ఇప్పటికే 32 బస్ కోచ్ లు తిప్పుతోంది. వీటికి తోడు 11.5 కోట్ల రూపాయలతో కొత్త ఓల్వా బస్సులను కొన్నారు. వీటిని తిరుపతి నుంచి బెంగుళూరు, చెన్నై, కోయంబత్తూరు, మదురై, మంగుళూరు, కుంభకోణం తదితర టూరిజం కేంద్రాలకు నడుపుతారు. ఇప్పటికే విశాఖపట్నం నుంచి లోకల్ సిటీ టూర్లు, అరకు, బుర్రా గుహలు, అరసవిల్లి, శ్రీకాకుళం, కళింగపట్నం, పట్టిసీమ, పాపికొండలు బస్సులు నడుస్తున్నాయి. దేశవ్యాప్తంగా పర్యాటక అభివృద్ధి తమ లక్ష్యం అని మంత్రి భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ ఛైర్మన్ జయరామిరెడ్డి, ఎం.డి హిమాన్షు శుక్లా పాల్గొన్నారు.

# ఐపీఎల్ తెలుగు కామెంటేటర్లు వీరే

ముంబయి: ఈ ఏడాది మెగా ఐపీఎల్ టోర్నీ ఆరంభం కోసం అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈసారి ఏకంగా ఆరు భాషల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. తెలుగులో ఎన్టీఆర్ ఐపీఎల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడే ప్రతి మ్యాచ్‌కు ఎన్టీఆర్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఇక ఈ ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లు తెలుగులో ప్రసారమవుతున్నందున వాటికి వ్యాఖ్యానం ఎవరు చేస్తారా? అని అభిమానులకు సందేహం ఉంది. ఐతే, తాజాగా ఐపీఎల్ నిర్వాహకులు ఆరు భాషల్లో వ్యాఖ్యానం నిర్వహించే వారి జాబితాను వెల్లడించారు. వెంకటపతి రాజు, వేణుగోపాల్ రావు, కల్యాణ్ కృష్ణ, సి.వెంకటేశ్, చంద్రశేఖర్, పి.సుధీర్ మహావడి తెలుగులో వ్యాఖ్యానం చేస్తారని తెలిపారు. ఇంగ్లీష్, హిందీ, బంగ్లా, కన్నడ, తమిళ్, తెలుగు భాషల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. హైదరాబాద్ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ హిందీ కామెంటరీ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్నాడు. అన్ని భాషల్లో కలిపి సుమారు 100 మంది కామెంటేటర్లు ఈ ఏడాది ఐపీఎల్‌కు పని చేయనున్నారు.

ఏప్రిల్ 7న ఐపీఎల్ 11వ సీజన్ ప్రారంభంకానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్.. చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఢీకొట్టనుంది.

# డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు ప్రముఖుల నివాళి



జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటిస్తున్న వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి తదితరులు



జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు



విజయవాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యే గౌతు శ్యాంసుందర్ శివాజీ



ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో బాబూ జగ్జీవన్ రామ్ 111వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com